ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026
పేజీలు : 8

## అనారోగ్యశీ తో బాధపడుతున్న కావలి నరసింహులు

**-బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు.**

కేటి దొడ్డి సెప్టెంబర్ 17( ప్రజా దర్బార్ ):



కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావలి గోపి తండ్రి కావలి నరసింహులు మరియు గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన అహ్మద్ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు.వీరి వెంట జి. రాఘవేంద్ర రెడ్డి, సి.కె. రంగన్న, అల్లపాడు ప్రతాప్, సోమశేఖర్ రెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి, నరసింహులు, గోవిందు, అంజి, ప్రహ్లాద్, ఈరన్న మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన వడ్డేపల్లి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ మంజుల






గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజా దర్బార్):

వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి బీసీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. పోటీల్లో ఉత్సా హంగా పాల్గొని ప్రతిభను చాటుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవాలని సూచించారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాల ని ఆకాంక్షించారు.పాఠశాల సమస్యలపై స్పందన: పాఠశాల ఆవరణలోకి పందులు వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని ఉపాధ్యాయులు వడ్డేపల్లి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు అజయ్ కుమార్, కౌన్సిలర్ విజయభాస్కర్, తిమ్మప్ప, మహేష్, నాగరాజు, చాంద్ బాషా, పైపాడు కొండల్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతిమహా యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతినిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ నవగ్రహ పూజ రుద్రాభిషేకం శ్రీ విశ్వకర్మ మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంజరిపించారు విశ్వకర్మ మహా యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేనుశాలువాలతోఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ సురేంద్ర, కౌన్సిలర్ మమ్మద్ నిజాం, రాజేష్గౌడ్తది తరులున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శ్రీ విరాట విశ్వకర్మ భగవాన్ విగ్రహం ఊరేగింపు వైభవంగా పట్టణ పుర వీధుల గుండా సాంప్రదాయపద్ధతిలో కోలాటాలు భజన సంకీర్తనలు చెక్క భజనమండలి తో వైభవంగాసాగింది.అంతకు ముందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅన్నప్రసాద వితరణ నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, స్వర్ణకార సంఘం, కార్పెంటర్స్ సంఘంవిశ్వబ్రాహ్మణులు కౌన్సిలర్లు జయలక్ష్మి నగేష్ చారి, ప్రకాష్ చారి పాండు చారి, కొండోజు రవీంద్ర చారి ,ప్రతాప్ చారి, రాజు చారి కేశవాచారి, విష్ణు చారి వేణు చారి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు

**-నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు: మాగనూర్ ఎస్సై అశోక్ బాబు**

మాగనూర్,సెప్టెంబర్ 17, ( ప్రజా దర్బార్ ):



గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండల ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని మాగనూర్ ఎస్సై అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. గౌరవ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, నారాయణపేట ఆర్డీఓ జారీ చేసిన నిషేధ ఉత్తర్వుల మేరకు పండుగలు, ఉత్సవాల ఊరేగింపుల్లో డీజేలు వినియోగించడంపై నిషేధం అమల్లో ఉందని ఎస్సై తెలిపారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రల్లో డీజేలనువినియోగించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలుడీజే నిర్వాహకులు నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు డీజే పరికరాలను సీజ్ చేస్తామని ఎస్సై అశోక్ బాబు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే ఉత్సవ నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే మాగనూర్ మండలంలోని డీజే నిర్వాహకులకు నిషేధ ఉత్తర్వులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.నిమజ్జన ప్రదేశాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్సై సూచించారు. చెరువులు, ఇతర నీటి వనరుల వద్ద భద్రతా పరిమితులు దాటి నీటిలోకి వెళ్లకూడదని, ఈత రాని వారు నీటిలోకి దిగరాదని తెలిపారు. పోలీసుల సూచనలు, బారికేడ్లు, భద్రతా ఏర్పాట్లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై ప్రమాదకరంగా నిలబడిప్రయాణించకూడదని, శోభాయాత్రలో తోపులాటకు తావులేకుండా క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై అశోక్ బాబు కోరారు.

## గోనుపాడు గ్రామంలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




గద్వాల సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):
గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో సర్పంచ్ జి. రాములమ్మ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ఈ సందర్భంగా గ్రామంలోని రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ జి. రాములమ్మ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జి. రాములమ్మ మాట్లాడుతూ... ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ స్మార్ట్ రేషన్ కార్డులను భద్రంగా ఉంచుకొని, ప్రభుత్వం అందించే రేషన్ మరియు ఇతర సంక్షేమ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు.గ్రామ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురా వడంలో గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ సత్యమ్మ రాముడు వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి, జిపిఓ గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## రాజోలిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**-బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు కనికే శశి కుమార్..!**

రాజోలి, సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భ ంగా జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వ హించా రు.మండల అధ్యక్షుడు కనికే శశికుమార్ జెండాను ఆవిష్కరించా రు . అనం తరం.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దిన వేడుకల సంద ర్భంగా కేక్ కట్ చేసి ,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ఎస్.



రామ చంద్రరెడ్డి మాట్లాడుతూ.. 79 ఏళ్ల నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిన చారిత్రాత్మక దినం సెప్టెంబర్ 17 అన్నారు. 1948 సెప్టెం బర్ 17న ,సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో జరి గిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం.. భారత్ లో విలీన మైందని, వీరులత్యాగాల ఫలితమే ఈ విమోచనమని పేర్కొ న్నారు.ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా సెప్టెంబర్ 17ను అధికారికంగా 'హైద రాబాద్ విమోచన దినం'గా ప్రకటించి ఘనంగా నిర్వహి స్తుంటే, రాష్ట్రంలో గత ప్రభు త్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలతో ఈ చరిత్రను దాచి పెట్టాయని, తెలంగాణ విమోచన దినాన్ని అధికారి కంగా నిర్వహించాలని బీజేపీ ఎప్పటినుంచో పోరాడు తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ ఆంజనేయులు, మండల నాయకులు గోవిందరాజు లు, కొంకతి రాము, కేదర్ వీరేష్, ఓబీసీ మండల అధ్యక్షుడు గట్టు రామ్, రాజు, తుంకుంట అంజి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

దామరగిద్ద,సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):
నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత దుస్తులు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర సంక్షేమ పథకాలను అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళావతి,గ్రామ పెద్దలు రవీందర్‌రెడ్డి, గోపాల్, గోవింద్‌రెడ్డి, సదానందం, సాయి,అంజి, ఉపాధ్యాయులు ఆనంద్,మహేష్,శారద, గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సీతానాయక్ తండాలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

**-ప్రత్యేక అధికారి కాడ నిధులతో 30 లక్షలు మంజూరు**

మద్దూర్, సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్)
మద్దూరు: మండల పరిధిలోని సీతానాయక్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశా రు. గ్రామపంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో తండా సర్పంచ్ కవిత శంకర్ నాయక్ కొడంగల్ ప్రత్యేక అధికారి కాడ వెంకటరెడ్డిని కలిసి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.



స్పందించిన ప్రత్యేక అధికారి కాడ నిధుల నుంచి రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు, తండా సర్పంచ్ కవిత శంకర్ నాయక్ కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుళ్ల నర్సింహులు, మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల బాలయ్య, మద్దూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, యాదగిరి పటేల్, తండా ఉపసర్పంచ్ గిరిభాయ్, రమేష్ నాయక్, రవి నాయక్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు


అమరచింత సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్)
భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, అమరచింత పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో పలు సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ విశేషాలు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ: పట్టణంలోని ప్రధాన ఆసుపత్రులను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు మరియు జ్యూస్ పంపిణీ చేశారు ఈ సేవా కార్యక్రమాల్లో అమరచింత పట్టణ బిజెపి అధ్యక్షురాలు డాక్టర్ ఎం.కె. లావణ్య అంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు నరాల నారాయణ , మరాఠి అశోక్ , కౌన్సిలర్లు మేర్వ రాజునారాయణపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ ,వీధ విష్ణు వర్ధన్ , పరుపల్లి ఉషన్న , మాజీ మండల అధ్యక్షుడు విజయ్ యాదవ్ , మాజీ పట్టణ అధ్యక్షుడు శ్యామ



భాస్కర్ , బూత్ అధ్యక్షులు శ్యామ భరత్ కుమార్, నరసింహ సాగర్, కుమ్మరి శ్రీను, తోకలి వెంకటేష్, తిరుమల సత్యనారాయణ, తోకలి గణేష్, వీరన్న గౌడ్, బాల్ కుమార్, బిజేవైఎం నాయకులు వగ్గు సందీప్, ఉదయ్ కుమార్, ఆమలి వెంకటేష్ మరియు బిజెపి కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీధి దీపాలు లేక అంధకారంలో ఉమిత్యాల గ్రామం

కేటీ దొడ్డి, సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):
కేటీ దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామం గత సంవత్సరం నుండి వీధి దీపాలు లేక అంధకారంలో మగ్గుతోంది. సాయంత్రం 6 దాటితే అంగడికి వెళ్లాలన్నా భయమేస్తో ందని, చీకట్లో కుక్కల భయంతో బయటకు రాలేకపోతు



న్నామని గ్రామస్తులు వాపోతు న్నారు. ప్రధాన సమస్యలు రోడ్డు ప్రమాదాలు గుంతలు, స్పీడ్ బ్రేకర్లు, మలుపులు కనిపించక ద్విచక్ర వాహనదా రులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు.భద్రత కరువు:చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరిగే అవకాశం ఉంది. మహిళలు, పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారు.విష జంతువుల భయం: పాములు, తేళ్లు కనిపిం చకపోవడం, వీధి కుక్కల దాడులతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. అత్యవసర వేళ ఇబ్బందులు రాత్రివేళ ఆరోగ్యం క్షీణిస్తే ఆసుపత్రికి వెళ్లడానికి కూడా వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్నారు.వ్యాపారాలకు దెబ్బ: చీకటి వల్ల రాత్రి వేళ ఎవరూ బయటకు రాక స్థానిక చిన్న దుకాణాల వ్యాపారాలు పడిపోయాయి.వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామాన్ని అంధకారం నుండి కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరుతు న్నారు.

## ఊట్కూర్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



ఊట్కూర్,సెప్టెంబర్ 17, (ప్రజా దర్బార్ ):

మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ప్రజా పాలన (తెలంగాణ విమోచన దినోత్సవం) ప్రభుత్వ అధికారికంగా పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్(ఎంపీడీవో) ఆవరణలో పూజా, పావని,జాతీయ పథకాన్ని ఎగరవేశారు.అలాగే తాసిల్దార్ (MRO ) కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ అశోక్ కుమార్ జాతీయ జెండాన్ ను ఎగరవేశారు.మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి (ఇంచా) గణేష్ రెడ్డి జాతీయ పథకాన్ని ఎగరవేశారు . ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతా స్వతంత్ర పోరాట సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,మండల ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సంబంధిత కార్యాలయ అధికారులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేత

-బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య



వెల్దండ ,సెప్టెంబర్ 17 ( ప్రజాదర్బార్ )

మండల కేంద్రానికి చెందిన ఉమ్మణమైన యాదమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందరు ఈ . విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలికి దేహం పై పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలను అందజేశారు.బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమ ంలో మాజీ ఎంపీటీసీలు నిరంజన్, లింగం, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, పిల్లి దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్, జంగిలి రవికుమార్, మట్ట శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, అనిల్, వెంకటేష్, సైదులు, శ్రీకాంత్, శేఖర్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజోలిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

-రైతుల కోసం తొలి ప్రాణత్యాగం చేసింది దొడ్డి కొమరయ్య: సిపిఎం మండల కార్యదర్శి విజయ్ కుమార్..

రాజోలి సెప్టెంబర్ 17,

(ప్రజా దర్బార్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా రాజోలి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహి ంచారు.ఈ సంద ర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజల కోసం మొట్టమొద టగా ప్రాణాలు అర్పిం చిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. జమీందార్లు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధురా లు చాకలి



ఐలమ్మ అని, ఆమె పండించిన పంటను గుంజుకునేందుకు దొరలు ప్రయత్నించిన ప్పుడు ధైర్యం గా ఎదురించిందని కొనియా డారు.నాటి దొరల పాలన ఎంత క్రూరంగా ఉండేదో వివరిస్తూ.. పొలం పనులకు వెళ్లే కూలీ తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వడానికి వెళ్లాలంటే ముందు దొర ముందు చనుబాలు పిండి చూపించాలని ఆదేశించే వారని, అప్పట్లో 4000 మంది రైతులు ప్రాణత్యా గాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పంటలు వేసుకుంటే విపరీ తమైన శిస్తు వసూలు చేసే వారని, శిస్తు కట్టకపోతే పండించిన పంటను దౌర్జన్యంగా ఇళ్లకు తరలిం చుకుపోయే వారని, వెట్టి చాకిరిచేయించుకునేవారని, ఇంట్లో పెళ్లి జరిగితే తొలి రాత్రి దొర ఇంట్లోనే ఉంచు కునే దురాచారం ఉండేదని అన్నారు. ఇలాంటి దుర్మా ర్గపు పాలనపై కమ్యూని స్టులు, రైతాంగం పోరాటం చేసి ప్రాణత్యా గాలు చేశా రని గుర్తు చేశారు.ఈ కార్య క్రమంలో రైతులు: గోపాల్ రెడ్డి, ఉద్యమాల నేత: మద్దూర్ గోవర్ధన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గౌండరాజు, సాలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ఆత్మకూర్, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ పట్టణంలో గురువారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఐకేపీ, మున్సిపల్ కార్యాలయం, ఎక్సైజ్, పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, మార్కెట్ యార్డు, సింగిల్ విండో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు,అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాల్సిన అవసరాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ జి. నాగమణి రాజేష్, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా, తహసీల్దార్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రమేష్ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్తో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది,డీసీసీ జిల్లా కార్యదర్శి తులసిరాజు



యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్, కౌన్సిలర్లు సద్దల తులసి, వెంకట్ రాములు, కోట్ల తిరుపతి, కోఆప్షన్ సభ్యులు జహంగీర్, శీను, సౌజన్య గంగ, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఈర్లదిన్నె శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు పరమేష్, కాంగ్రెస్ నాయకులు అజ్మత్, గద్దం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నిరసన

అమరచింత సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్)

అమరచింత లో పోలీస్ స్టేషన్.ఎస్సై స్వాతికి ఫిర్యాదు. అమర చింతలో గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట హమర ప్రసాద్ తీరు నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా కె.వి పిఎస్ జిల్లా ఉపాధ్య క్షులు. యస్.ఈ. శ్యామ్ సుందర్. అంబేద్కర్ జాతరకమిటీ జిల్లా అధ్యక్షులు. కె. విజయ్,ఎం ఆర్ పి ఎస్ అమరచింత మండల అధ్యక్షులు ఎ. ప్రశాంత్ కుమార్. మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు 9వ వార్డు కౌన్సిలర్ వేద విష్ణు. దళిత సంఘశ జిల్లా నాయకులు యస్. ప్రభుదాసు. 4వ వార్డు కౌన్సిలర్ వనిత ప్రకాశం. ఏడవ వార్డు కౌన్సిలర్. ఇజ మాధవి రాజేందర్.కో ఆప్షన్ సభ్యులు యస్. అజయ్. తౌ ఫిక్.షాజహాన్ బేగం లు మాట్లాడుతూ కల్పిత నాయకుడు అంబేద్కర్ అనే. పుస్తకం రచించి ఈనెల 18న హైదరా బాదులో విడుదలకు పూనుకున్న నేపథ్యాన్ని నిర సిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు హమర ప్రసాద్ పై వెంటనే ఎఫ్ఆర్ ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ అమరచింతలోని పోలీస్ స్టేషన్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. భారత



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అవమానిస్తూ హమారా ప్రసాద్ గతంలోనూ నేను గాడ్సేన్ అయింటే గాంధీని చంపినట్లే అంబేద్కర్ను చంపేవాడినని తీవ్ర పదజాలంతో అంబేద్కర్ను దూషించారని ఇటువంటి క్రూరత్వం కలిగిన హమర్ ప్రసాద్ పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు 18న హైదరాబా దులో బుక్కు రిలీజ్ చేసినందుకు ఏర్పాట్లు చేస్తున్నాడుకనుక వెంటనే ప్రభుత్వం ఆ బుక్కును నిషేధించాలని డిమాండ్ చేశారు లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎస్సీ అరుణ్ కుమార్ యస్. విజయ్. ఏ హరీష్ ఏ రవి కుమార్. ప్రత్యూష్. భరత్ అశోక్ కుమార్. శరత్ నెపోల్ జాన్. బాలు తదితరులు పాల్గొన్నారు

# పాంచజన్య సంకల్ప సభ - విజయ వంతం చేయండి

**-తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

**గద్వాల సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్ ):**

నారాయణపేట నియోజకవర్గంలో గవినర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొడంగల్ పాంచజన్య సంకల్ప సభ ఇంచార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20న ఆదివారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల కేంద్రంలో కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొనే పాంచజన్య సంకల్ప సభను నిర్వహిస్తున్నట్లుతెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామా జిక న్యా యం అనే ఐదు ప్రధాన అంశాల ను ఎజెండాగా తీసుకొని ప్రజల కోసం భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్ర మాలను ప్రజలకు వివరిం చడమే పాంచజన్య



సంకల్ప సభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు నారా యణపేట నియోజక వర్గం నుంచి ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజ యవంతం చేయాలని గొంగళ్ల రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# కమ్యూనిస్టుల తెలంగాణ విముక్తి చరిత్రను మార్చలేరు: సిపిఐ

**వనపర్తి సెప్టెంబర్ 17 ( ప్రజా దర్బార్):**

నిజాం పీడన నుంచి తెలంగాణ విముక్తికి కమ్యూనిస్టులు సాగించిన సాయుధ పోరాట చరిత్రను ఎవరు మార్చలేరని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోరాట యోధులు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మొయినుద్దీన్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సోయబుల్లాఖాన్ తదితరుల చిత్రపటాలకు సిపిఐ మాజీ సర్పంచ్ కళావతమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ.. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందన్నారు. ప్రజలను పీడిస్తున్న నిజాం రజాకర్లను భూస్వాములు దొరలను గ్రామాల నుంచి తరిమికొట్టి మూడువేల గ్రామాలను విముక్తం చేసిందని, భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూములను పంచిందని ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులైనారన్నారు. కమ్యూనిస్టుల పోరాటంతోనే నిజాం దిగివచ్చి హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేశారన్నారు. కమ్యూనిస్టుల ఇంతటి మహత్తర త్యాగాలను




పోరాటాలను కనుమరుగు చేసేందుకు బిజెపి వంటి మతతత్వ శక్తులు దీన్ని హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నాయని తిప్పి కొట్టాలన్నారు. ఇండియాలో హైదరాబాద్ విలీనమైన నేపథ్యంలో ప్రభుత్వం విలీన దినాన్ని అధికారికంగా జరపాలని, నాటి పోరాట చరిత్రను విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్చి స్ఫూర్తి కలిగించాలన్నారు. అమరుల పోరాట స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో శ్రమజీవుల అభివృద్ధి సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాలకృష్ణ, నేతలు పృథ్వీనాదం,చిన్న కురుమన్న, శేఖర్, మహేష్, వంశీ, శిరీష, జ్యోతి, శ్రీదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్ ):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర మేకలు గొర్రెలు అభివృద్ధి సహకార అభివృద్ధి సమైక్య ఛైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. అలాగే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఢిల్లీ అధికార ప్రతినిధి, ఏపీ జితేందర్ రెడ్డి



ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రీజ్వాన్ బాషా షేక్ గారు, ఎస్పీ శ్రీనివాస్, గ్రంథాల య చైర్మన్ శ్రీ నీలి శ్రీనివాసులు గారు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## బీజేపీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

**కల్వకుర్తి సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్)**



సృష్టికి మూలకారకుడు, ప్రథమ శిల్పి శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా కల్వకుర్తి బీజేపీ పార్టీ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి శ్రీవిశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆచారి గారు మాట్లాడుతూ విశ్వకర్మ బ్రహ్మ మానస పుత్రుడు అన్నారు. ఈ విశ్వానికి మూలాధారం అయినటువంటి వ్యక్తి, ప్రతి చేతివృత్తి వారికి అభయమిచ్చే ఆశ్రమించే దేవుడని, సనాతన ధర్మంలో విశ్వకర్మకు అత్యంత ప్రాధాన్యత కలదని ఆచారి పేర్కొన్నారు. తమ నైపుణ్యం, శ్రమతో దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటున్న శ్రమజీవులు, చేతివృత్తుల కళాకారులు, కార్మికులందరికీ ఆచారి విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూర్, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):**



ఆత్మకూర్ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా, డీసీసీ జిల్లా కార్యదర్శి తులసిరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ గురువారం పరిశీలించారు,ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ పనులతో పాటు కోర్టు సమీపం వరకు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలిం చారు. పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డి. రహమతుల్లా మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఆత్మకూర్ పట్టణంలో దశలవారీగా వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయని తెలిపారు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమ ంలో కౌన్సిలర్ కోట్ల తిరుపతి, కోఆప్షన్ సభ్యులు జహంగీర్, సౌజన్య గంగ, కాంగ్రెస్ నాయకులు తులసి వెంకట రాములు, అజ్మత్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి**

**మద్దూర్ సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్)**



మద్దూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నజ్మత్ నదీమ్‌తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజరిక వ్యవస్థకు ముగింపు పలికి ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడమే ప్రజాపాలన దినోత్సవం ఉద్దేశమన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులర్పించారు. విద్యార్థులు దేశభక్తి, సామాజిక బాధ్యతతో పాటు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దూరులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం మార్మోగిన జాతీయ జెండా

మద్దూర్: సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):



మద్దూరు పట్టణంలో గురువారం ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, పురపాలక కార్యాలయం, మండల పరిషత్, వ్యవసాయ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేష్ గౌడ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విజయ్ కుమార్, పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్లీకర్ సరస్వతి, జనార్ధన్ మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ఎ. ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓదురోళ్ల భాగ్యశ్రీ శంకర్‌రెడ్డి, కమిషనర్ సి. శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు జీడి వెంకటయ్య, కౌన్సిలర్ గడ్డమీది గోవిందు, జనరల్ సెక్రటరీ కె. నర్సింలుగౌడ్, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రాధాన్యతను వివరించారు.

## తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాలి

కొత్తకోటసెప్టెంబర్17(ప్రజాదర్బార్):

తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు,మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ బూషన్ కోరారు. సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టంతో పాటు, నాటి ప్రజా పోరాటాలు, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని స్వామివివేకానంద విగ్రహం ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భరత్ బూషన్ మాట్లాడుతూ భావితరాలకు పరిచయం చేసేలా హైదరాబాద్ విమోచన చరిత్రను దాచిపెట్టడం సాధ్యం కాదని అన్నారు. నాటి పోరాటాలు, త్యాగాలు, వీరుల స్ఫూర్తిని ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, చరిత్రను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా ఫోటో ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా భావితరాలకు చేరవేయాలని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ సంకల్పం,ఆపరేషన్ పోలోతో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం వెంటనే భారత యూనియన్‌లో విలీనం కాలేదని,అనంతరం భారత ప్రభుత్వం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో 1948 సెప్టెంబర్ 13న ప్రారంభమై సెప్టెంబర్ 17న ముగిసిన అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందన్నారు.

హైదరాబాద్ విమోచన చరిత్రలో సామాన్య ప్రజల పోరాటాలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రత్యేక స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. కొమురం భీమ్, రాఘ్జీ గోండు, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ తదితరుల పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విమోచన పోరాటంలో త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాలని పేర్కొన్నారు. హైదరాబాద్ విమోచన



చరిత్రను ప్రతి విద్యార్థి, యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ,నిజాం--రజాకార్ల కాలంలో ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, వాటికి వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమాలను చరిత్రలో భాగంగా భావితరాలకు అందించాలని తెలిపారు. సెప్టెంబర్ 17 హైదరాబాద్ చరిత్రలో కీలకమైన రోజని అన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి దారితీసిన చారిత్రక పరిణామాలు, ప్రజల పోరాటాలు, అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రను దాచేస్తే దాగేది కాదు త్యాగాలను మరచిపోతే చరిత్ర క్షమించదని,

**వీరుల పోరాట స్ఫూర్తిని తరతరాలకు అందించాలి.”**

హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల కోసం నాటి తరాలు చేసిన పోరాటాలను గుర్తుచేసుకోవడం, అమరవీరుల త్యాగాలను గౌరవించడం నేటి తరానికి బాధ్యత అని కొమ్ము భరత్ బూషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రాజవర్ధన్ రెడ్డి,కొమ్ము భరత్ భూషణ్, మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి,నవీన్ రెడ్డి,నెల్లికంటి శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ గౌడ్,సత్యం సాగర్,ఆవుల రాఘవేందర్ గౌడ్,స్టార్ బాలు,న్యాయవాది రాములు యాదవ్,రాజారామ్ యాదవ్, గోవింద హళ్లి కృష్ణ యాదవ్,రామన్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,చిలుకటిచిన్న,ఎం. శ్రీకాంత్ రెడ్డి,ఫ్లెక్సీ వెంకటేష్, అరవింద్ గౌడ్, మహీందర్ నాయుడు, కొమ్ము సురేష్, జి. నాగరాజు యాదవ్, పొన్నకంటి రవి,జాను నాయక్, బొక్కలన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోస్టల్ విడుదల

నారాయణపేట,సెప్టెంబర్ 17,(ప్రజా దర్బార్ ):

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20 న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో భారీ బహిరంగ సభ కు సంబంధించిన పోస్టర్ ను గురువారం పేటలో విడు దల చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గంగొళ్ల రంజిత్ కుమార్,నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయ ణపేట నియోజకవర్గ ఇన్ చార్జి గవినొళ్ల శ్రీనివాస్ మా ట్లాడు తూ ఈ సభకు పార్టీ అధ్యక్షురాలు కవిత అక్క ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు,ఆలోచనలు, భవిష్యత్ కార్యాచరణను వివరించనున్నట్లు వారు తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం,ఉద్యోగ ఉపాధి కల్పన,రైతు సంక్షేమం,సామాజిక న్యాయం తదితర అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ పాంచ జన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి



చేయాలని, పార్టీ అధ్యక్షురాలు కవిత అక్కను ముఖ్యమంత్రి చేసే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభకు నారాయణ పేట జిల్లా ప్రజలు,కొడంగల్ నియోజకవర్గ ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు,పల్లెబండ నర్సిములు,దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ కాందేన్ పల్లి జి. శ్రీనివాస్ గౌడ్,మొగల్ మ ద్క అనిల్కుమార్,శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-ఉపాధ్యాయులు శివ రాముడు గణేష్ శివశంకర్ ఆధ్వర్యం లో**

చిన్నంబావి సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):



మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న నూతన డిఎస్సీ 2008 2024 ఉపాధ్యాయ మిత్రులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఎంఆర్సి చిన్నంబావి మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు మండలంలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే విద్యార్థులకు చేరువై వారి విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతున్న నూతన ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని సోదర భావంతో నిర్వహించారు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు శివరాముడు గణేషు శివశంకర్ ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి ఆర్ రాజేందర్ రావు ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఎంపిఓ రామస్వామి రమణమ్మ జిహెచ్ ఎం విజయవర్ధిని జిహెచ్ ఎం స్వామి ఎస్ ఏ పాల్గొని నూతన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు నూతన ఉపాధ్యాయులు మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు

## చెనుగోనిపల్లి చెరువు వద్ద షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

గద్వాల, సెప్టెంబర్ 17(ప్రజాదర్బార్):



గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్ద గురువా రం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ అధికారుల సమాచారం ప్రకారం.. గద్వాల 33 కేవీ సబ్ స్టేషన్ నుంచి సరఫరా అయ్యే విద్యుత్ లో లోడ్ పెరగడంతో చెరువు సమీపంలోని డబుల్ పోల్ వద్ద జంపర్ల నుంచి నిప్పులు చెలరేగి వైర్లు తెగిప డ్డాయి. దీంతో మంటలు పక్కనే ఉన్న గడ్డి, జమ్ము చెట్లకు వ్యాపించాయి. స్థానిక రైతు సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ తో ఘటనా స్థలా నికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో చెరువు చుట్టూ ఉన్న చెట్లు కాలిబూడిదయ్యాయి. సకాలంలో స్పందించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**-స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం**

**పెద్దమందడి, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):**

సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని పామిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ స్వేచ్ఛ గగనాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన వీర యోధులకు వందనాలు సమర్పించడం ప్రజా పాలనలో ప్రజలకు అన్ని విధాల సేవా కార్యక్రమాల అందిస్తూ, స్వచ్ఛతా హి సేవ మన చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలలో,మనప్రక్కల,రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతి ఉప సర్పంచ్ పానుగంటి రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ వార్డ్ మెంబర్ కావలి యాదమ్మ, పద్మమ్మ పాఠశాల విద్యార్థులు, గ్రామ ,కాంగ్రెస్




నాయకులు మాజీ సర్పంచ్ తిక్కన్న భీమిరెడ్డి కొంకలి నరసింహ, పానుగంటి వెంకటయ్య పానుగంటి హనుమంతు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,మత సామరస్యంతో నిర్వహించాలి



**-డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు:ఎస్పీ డాక్టర్ వినీత్**

**ఉట్కూర్,సెప్టెంబర్ 17, (ప్రజా దర్బార్):**

గణేష్ ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.గురువారం ఉట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో గణేష్ మండపాల నిర్వాహకులు,ప్రజాప్రతినిధులు,యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

**డీజేలకు అనుమతి లేదు**

గణేష్ శోభాయాత్రలు, ఇతర మతపరమైన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంప్రదాయ కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వాయి ద్యాలను ప్రోత్సహించాలని సూచించారు. నిమజ్జనంలో అప్రమత్తత అవసరం నిమజ్జన సమయంలో నిర్వాహకులు,యువత, భక్తులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు,అగ్నిమాపక సిబ్బంది,క్రేన్లు తదితర అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.చిన్నారులను నీటి వనరుల వద్ద ఒంటరిగా అనుమతించవద్దని సూచించారు.

**పెద్ద విగ్రహాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఎస్పీ పోలీసు,సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉట్కూరు చెరువును పరిశీలించారు. చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున పెద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.పెద్ద విగ్రహాలను మక్తల్ ట్యాంక్ లేదా కృష్ణా నదిలో నిమజ్జనం చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.పెద్ద విగ్రహాల నిర్వాహకులు ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**మత సామరస్యానికి ప్రతీకగా ఉత్సవాలు**

అనంతరం ఉట్కూరు పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో ఎస్పీ శాంతి సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని హిందూ--ముస్లిం మత పెద్దలు పరస్పరం సహకరించుకుంటూ శాంతి, సోదరభావాన్ని కాపాడాలని కోరారు.శోభాయాత్ర మార్గాల్లోని మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వదంతులను నమ్మకుండా, సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ ఉల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేశ్, సీఐ రామ్ లాల్, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్సైలు రమేష్, భాగ్యలక్ష్మి రెడ్డి,ఎంఆర్ఓ అశోక్ కుమార్,ఎంపీడీఓ, హిందూ--ముస్లిం మత పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు,యువత తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**దామరగిద్ద,సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్):**

మండల పరిధిలోని ముస్తాపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ సరస్వతి,గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా, జీవితంలో సరైన మార్గంలో నడిపిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్య అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అంజిలయ్య గౌడ్, రోషలప్ప,మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, లాలప్ప, గోవిందు,శరణప్ప, ఉసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**పెద్దమందడి, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దమందడిలోని వివిధ గ్రామపంచాయతీలలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఘన ంగా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఐకేపీ, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, సింగిల్ విండో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు,అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ నేల కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని, ఈ సందర్భంగా ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాల్సిన అవసరాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో పరిణత, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, స్థానిక సర్పంచ్ ఎస్ గంగమ్మ రవి, ఉషన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం

**-భద్రాచలానికి క్షేత్రానికి తరలిన ఆర్య వైశ్యులు**

**వెల్దండ సెప్టెంబర్ 17 ( ప్రజాదర్బార్ )**



మండల పరిధిలో అజిలాపూర్ గ్రామంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస తిరు పతయ్య ఆధ్వర్యంలో నెలకొల్పి న వినాయకునికి గత మూడు రోజులుగా ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు, ఘనంగా నిర్వహించి గురువారం వినాయక విగ్రహాన్ని ప్రత్యేక భాజంత్రీతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక వాహనం ద్వారా భద్రాచలం పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లారుఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి జగదీశ్వర్, వాస అరుణ్, భాస్కర్, రవి, గోవర్ధన్, లక్ష్మయ్య, తోపాటు మహిళలు తదితరులు

# 18న గద్వాల గడ్డపై బీసీ సింహ గర్జన

**- 42% రిజర్వేషన్ కోసం వైఎస్ఆర్ చౌరస్తాలో ధర్నా, దీక్ష**

గద్వాల, సెప్టెంబర్ 17(ప్రజాదర్బార్ ):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 18న గద్వాల వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ధర్నా, దీక్ష చేపడుతున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ సలహాదారు వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42% రిజర్వేషన్ బిల్లులు ఆమోదించిందని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమానికిగద్వాల, అలంపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ కమిటీ సభ్యులు,మున్సిపల్, మార్కెట్ యార్డు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, బీసీ కుల సంఘాల నాయకులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ



ధర్నా, దీక్షకు బీసీ వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గణేశుని పూజలో పాల్గొన్న గ్రామ ఛత్రపతి శివాజీ యూత్...

-గణపతి విగ్రహ దాత: విద్యుత్ సబ్ ఇంజనీర్ పోతుల హరికృష్ణ.



మల్దకల్ సెప్టెంబర్ 17 ( ప్రజా దర్బార్):

మల్దకల్ మండల పరిధిలోని సద్దలో నిపల్లి గ్రామంలో నేడు గణేష్ పూజలో గ్రామ ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు. యూత్ ఆధ్వర్యంలో స్వామివారికి తీర్థ ప్రసాదాలు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు సమర్పించారు. ఈ సంవత్సరం గణేశుని ఆశీస్సులతో గ్రామ రైతులు, ప్రజలం దరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమాన్ని శ్రీ స్వయంభూ శ్రీకృష్ణ స్వామి అర్చకులు పాండు స్వామి విజయవంతం చేశారు.

## కురుమిద్దలో వాటర్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

కల్వకుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్)

కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామ పంచాయతీ పరిధిలో వాటర్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి హాజరై గ్రామ సర్పంచ్ పుల్లగూర్ల కృష్ణారెడ్డితో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, కొరతను గుర్తించి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన సర్పంచ్ కృష్ణారెడ్డి అభినందనీయుడన్నారు. గ్రామ ప్రజలు వాటర్ ప్లాంటును సద్వినియోగం చేసుకోవాలని గ్రామ అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆచారి



తెలిపారు. ప్రజల మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కురుమిద్ద గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తల్లోజు ఆచారి పేర్కొన్నారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం

-సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి

చిన్నంబావి సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్) :



మండల పరిధిలోని కొప్పునూరు సహకార సంఘం ఆధ్వర్యంలో సిఎస్సి కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ నూతన కార్యాలయాన్ని సీఈవో నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా సహకార సంఘం అధికారి రఘునందన్ రావు కొప్పునూరు సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బగ్గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈ సిఎస్సి సెంటర్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో సౌలభ్యకరంగా ఉంటుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో సులువైన మార్గమని ఈ సందర్భంగా అన్నారు చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు మరియు ప్రజలు సిఎస్సి సెంటర్ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సర్వీస్ సెంటర్లో రైతులకు మరియు ప్రజలకు ఉపయోగపడే సేవలు రైతు సేవలు ప్రభుత్వ సేవలు ప్రభుత్వ ఆన్లైన్ సేవలు భూమి మరియు రెవెన్యూ సేవలు పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ పంటల భీమా భూ సార పరీక్ష సేవలు కిసాన్ క్రెడిట్ కార్డు సేవలు వ్యవసాయానికి సంబందించిన ఆన్లైన్ సేవలు పాన్ కార్డు పాస్ పోర్ట్ సిబిల్ రిపోర్టు ఈ శ్రమ్ కార్డులు పి వి సి కార్డు సేవలు డిజిటల్ పేమెంట్స్ ఆన్లైన్ అప్లికేషన్స్ నగదు ఉపసంహరణ నగదు బదిలీ సేవలు విద్యుత్ బిల్లు చెల్లింపు సేవలు మొబైల్ డి.టి.హెచ్ రీచార్జ్ రైలు బస్సు విమాన టిక్కెట్లు ప్రింటింగ్ స్కానింగ్ మరియు ఇతర ఆన్ లైన్ సేవలు ఆర్.ఓ.ఆర్ మరియు ఆన్లైన్ సేవలు, పహని మ్యూటేషన్ భూమి కి సంబందించిన ఇతర ఆన్లైన్ సేవలు మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సహకార సంఘ అధికారి రఘునందన్ రావు సూపర్ డేన్స్ రమేష్ బాబు శ్రీనివాసులు విజయ భాస్కర్ రెడ్డి సీనియర్ ఇన్స్పెక్టర్ మహబూబ్ అలీ సీఈవో నాగరాజు సొసైటీ డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ గుంటి వెంకటస్వామి తిప్పల మద్దిలేటి సొసైటీ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

పెద్దమందడి, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దమందడిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఘనంగా ఎస్ గంగమ్మ రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉషన్న ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం



గోపాల్పేట సెప్టెంబర్ 17 (ప్రజా దర్బార్ )

తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొనిమండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి గారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 76వ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది 25 సంవత్సరాల పరిపాలన పురస్కరించుకొని మోడీ గారు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు సేవ చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల ప్రవీణ్ గౌడ్ మరియు జిల్లా కౌన్సిల్ నెంబర్ మల్లికార్జున్ కోశాధికారి అనురాగ్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పల్లె మహేష్ జనరల్ సెక్రెటరీ వామన్ గౌడ్ యువ మోర్చా మల్లేష్ సీనియర్ నాయకులు దామోదర్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది.

## పార్టీలైన్ తప్పితే క్రమశిక్షణ చర్యలు తప్పవు

-వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి




**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17( ప్రజా దర్బార్):**

పార్టీ ఆదేశాలను అనుసరిస్తున్న నడుచుకోవాలని, పార్టీ ఆదేశాలను పాటించకుండా, పార్టీ లైవ్ తప్పితే క్రమశిక్షణ తప్పవని వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి హెచ్చరించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి మాట్లాడుతూ:గ్రామీణ మండల ప్రాంతాలలో నెలవారి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలో మండల ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లు నిర్వహించాలని చూపించారు. చేసిన కార్యక్రమాన్ని ఫోటోలతో, కార్యక్రమం సంబంధించిన అంశాన్ని జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగిన కార్యక్రమాలను సంపూర్ణమైన నివేదికతో రాష్ట్ర అధిష్టానానికి పంపించడం జరుగుతుందన్నారు.సమావేశానికి రాని సభ్యులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. రెండుసార్లు షోకాజ్ తీసుకుంటే, మూడోసారి పదవిని తొలగిస్తామన్నారు. అలాగే డిసిసి నూతన కార్యాలయాన్ని నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన తేదీని ప్రకటిస్తామన్నారు. జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో కమిటీ నిర్ణయించి అక్కడ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టడం జరిగిందని అందుకు సంబంధించి నిరసన ధర్నా కార్యక్రమాలు చేపట్టిన వారందరినీ అభినందించారు.జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్ధన్, సహదేవ్, ధనలక్ష్మి, రాజ్ కుమార్, విజయ్ కుమార్, పర్వతాలు, వెంకటేష్, కోట్ల రవి, పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు చాటి చెప్పాలి

-సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజాదర్బార్):**

భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు బండారు కుమార్ స్వామి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. ప్రజల స్వేచ్ఛ, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలనే ఆకాంక్షతో సాగిన ఉద్యమానికి ముగింపుగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం నిజాం పాలనకు ముగింపు పలికిందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల పోరాటం, అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సెప్టెంబర్ 17ను ఏ పేరుతో నిర్వహించాలనే విషయంలో వివిధ అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఈ చారిత్రక రోజుకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2024 నుంచి సెప్టెంబర్ 17ను లి"తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం"లిగా నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.గత ప్రభుత్వాలు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంలో వెనుకంజ వేశాయని, చారిత్రక ఘటనలను రాజకీయ ప్రయోజనాలతో ముడిపెట్టడం సరికాదని లోకనాథ్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సెప్టెంబర్



17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం 2022లో హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, మెంటం పల్లి పురుషోత్తం రెడ్డి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు భాషెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, మాజీ పార్లమెంట్ కో-కన్వీనర్ దాసరాజుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తిని మధుసూదన్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అరవింద్, వెంకటేష్ నాయక్, నవీన్, చిన్న రాయుడు, ఉందే కోటి, వెంకటేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ ఎస్

- జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు, ఇంచార్జ్ హనుమంతు నాయుడు

**గద్వాల, సెప్టెంబర్ 17(ప్రజాదర్బార్ ):**

గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్ జాతీయ జెండా, పార్టీ జెండాలను ఆవిష్క రించారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ అంటే త్యాగాల అడ్డా, పోరాటాల గడ్డ అని, సాయుధ రైతాంగ పోరాటం నుంచి మలిదశ ఉద్యమం వరకు అన్ని పోరాటాలకు స్ఫూర్తి ఇదేనని పేర్కొన్నారు. రాచరికానికి వ్యతిరేకంగా పోరాడి స్వేచ్ఛను ప్రసాదించిన అమరులకు నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో



గద్వాల నాయకులు కూడాఉన్నారనిగుర్తుచేశారు.కార్యక్రమంలో నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రా ములు, పద్మ వెంకటేశ్వర రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, చంటన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ పెరుమాళ్లు..!

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా దర్బార్):

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా అలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ పెరుమాళ్లు గురువారం వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలంపూర్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వ హించి, గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబి రంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో వడ్డేపల్లి మండల బీజేపీ అధ్యక్షులు , అలంపూర్ సోషల్మీడియా ఇన్‌ఛార్జ్ వినీత్, ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.



